## క్లుప్తంగా

### నియామకం



మల్హర్: సమాచార హక్కు రక్షణ వేదిక కాటారం సబ్ డివిజన్ ఇన్‌చార్జ్‌గా మండల కేంద్రం తాడిచర్ల గ్రామానికి చెందిన చింతలపల్లి కుమార్‌యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లుకు కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### కమిటీ ఎన్నిక

పలిమెల: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా బల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా దుస్స చిరంజీవి ఎన్నికై న్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.బుచ్చిరాములు, పెద్ది రాకేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కమిటీని వెల్లడించారు. తమకు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించడంపై పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆరె రాకేష్‌రెడ్డిలకు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఏవైఎస్ అడ్‌హాక్ కమిటీ..



రాజయ్య, టేకుమట్ల మండల అధ్యక్షుడు

టేకుమట్ల/చిట్యాల: అంబేడ్కర్ యువజన సంఘం అడ్‌హాక్ కమిటీ మండల కమిటీలను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకుడు మల్లయ్య, జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ వివరాలను వెల్లడించారు. టేకుమట్ల మండల అధ్యక్షుడిగా రాజయ్యను, ప్రధాన కార్యదర్శిగా గాదం దామోదర్, గౌరవ అధ్యక్షుడిగా నేరేళ్ల రామకృష్ణగౌడ్ ఎన్నుకున్నట్లు తెలిపారు. అలాగే చిల్యాల మండల అధ్యక్షుడిగా సరిగొమ్ముల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా మ్యాదరి సునీల్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

### యాదవ సంఘం కమిటీ..

కాటారం: అఖిల భారత యాదవ సంఘం గారెపల్లి నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు అడ్‌హాక్ కమిటీ సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా సింగనవేణ బాపు, అధ్యక్షుడిగా తొట్ల శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా కొడపర్తి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మహేందర్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులకు అడ్‌హాక్ కమిటీ సభ్యులు నియామకపత్రాలు అందజేశారు.

### మద్యం తాగి వాహనాలు నడపొద్దు



మహదేవపూర్: మద్యం తాగి వాహనాలు నడపొద్దని ఎస్సై ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై మంగళవారం ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గుర్తు తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయి 1930 నంబర్‌కు కాల్ చేయలని తెలిపారు. డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని సూచించారు.

### దరఖాస్తు చేసుకోవాలి

భూపాలపల్లి అర్బన్/టేకుమట్ల: ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని భూపాలపల్లి, టేకుమట్ల తహసీల్దార్లు శ్రీనివాసులు, మంజుల మంగళవారం వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. 2020 జనవరి 11 వరకు డిగ్రీ, డి ప్లొమా పూర్తి చేసిన పట్టభద్రలు, గ్రాడ్యుయేట్లు ఫిబ్రవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో లేదా ఫారం–18ను పూర్తి చేసి దరఖాస్తును తహసీల్దార్ కార్యాలయంలో అందించాలన్నారు.

### ఎండు గంజాయి పట్టివేత

రేగొండ: ఎండు గంజాయిని సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, రేగొండ పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. రేగొండ మండల కేంద్రం, తిరుమలగిరి క్రాస్ మధ్య గల ప్రధాన రహదారిపై సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద 3.5 కిలోల ఎండు గంజాయి లభించినట్లు తెలిసింది. గంజాయి విలువ సుమారు రూ.70 వేలు ఉంటుంది. వారిని రేగొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ గంజాయిని పట్టుకున్న వారిలో సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సీఐ పులి వెంకట్, ఎస్సైలు భాస్కర్, శ్రావణ్ , రేగొండ ఎస్సై రవికుమార్ ఉన్నట్లు తెలిసింది. ఈ విషయమై రేగొండ ఎస్సై రవికుమార్‌ను సంప్రదించగా ఎండు గంజాయి పట్టుకున్న విషయం వాస్తవమేనని, నిందితులను విచారిస్తున్నామని వెల్లడించారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



చిట్యాల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల: గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కొత్తపేట గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మించేందుకు కోటి రూపాయాలు నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, పీఆర్ ఈఈ దిలీప్, డీఈ రవి కుమార్, జెడ్పీటీసీ గొర్రె సాగర్, సర్పంచ్ గజ్జి రవి, మాజీ జెడ్పీటీసీ కాత్రివుల సాయిలు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఎంపీ ఎన్నికలలో సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజర్ల అశోక్, రాంనర్సింహారెడ్డి, అప్పం కిషన్, ముకిరాల మధువంశీ కృష్ణ, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, దబ్బెట రమేష్, గడ్డం కొమురయ్య, మూల శంకర్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

మండలంలోని టేకుమట్ల గ్రామంలోని ఆశిరెడ్డిపల్లిలో అమ్మ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు హాజరై మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ఎంపీ అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎస్సార్‌ఎస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్, జిల్లా కోర్టు అడ్వకేట్ బొట్ల సుధాకర్, మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్, నాయకులు కత్తి సంపత్, వీరేశం పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్య పరీక్షలు



మహిళలతో వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల కేందలోని ఆరోగ్య మహిళా కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 86 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 27 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. అనంతరం ఎస్సీ మర్రిగూడెం గ్రామంలో బాల ఆదాలత్ కార్యక్రమంలో భాగంగా 15 మంది చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. చిన్నారుల తల్లిదండ్రలకు మెడికల్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న సంస్థ సిబ్బంది

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మహితాపురం, మహితాపురం కాలనీలో మంగళవారం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 50 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ గొంది హనుమంతు, వాజేడు మండల కోఆర్డినేటర్ కామేష్, యానిమేటర్లు ప్రశాంత్, నరేష్, భాస్కర్, ప్రసాద్, ఇందిర, పద్మ, ఉషా, సవరూప, రమాదేవి తదితరులు ఉన్నారు.

# తూతూ మంత్రంగా రోడ్డు నిర్మాణం!



తేలిపోయి కనిపిస్తున్న తారు రోడ్డు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు నిర్మాణం నాణ్యతా లేకుండా తూతూ మంత్రంగా చేపడుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. జాతర సందర్భంగా ఊరట్టం స్థూపం నుంచి ఆర్‌టీసీ బస్టాండ్ వరకు అక్కడక్కడ కిలోమీటర్ పొడవునా రోడ్డు నిర్మాణం పనులు సాగుతున్నాయి. దెబ్బతిన్న పాత రోడ్డును తొలగించి కొత్త బీటీ నిర్మాణం పనులు చేస్తున్నారు. కంకర పోసి రోలింగ్ చేసి కొద్ది రోజుల పాటు నీళ్లు చల్లి బలంగా రోలింగ్ చేయాల్సి ఉంది. జాతర సమీపిస్తుండటంతో హడావుడిగా కంకర వేసిన కొద్ది రోజులకే తారు వేసి నిర్మాణం చేపడుతున్నారు. కాని రోడ్డు నిర్మాణం పనులు మాత్రం హడావుగా చేపడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నాలుగు రోజులకే తేలిపోయిన రోడ్డు..**

ఊరట్టం స్థూపం నుంచి జంపన్నవాగు సమీపం వరకు తారు రోడ్డు వేశారు. భక్తుల వాహనాల తాకిడికి రోడ్డు చిన్నపాటిగా గాడిలు ఏర్పడి రోడ్డు మధ్య తారు లేస్తోంది. హడావుడి పనులతోనే రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించి వేసిన నాలుగైదు రోజులకే ఇలా రోడ్డు గడిలు పడి తేలిపోయిందని పలువురు వాపోతున్నారు. మంత్రి సీతక్క రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించినా ఫలితం లేకుండా పోయింది.

# చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



రేగొండ: నేతాజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సతీష్‌రెడ్డి



మహదేవపూర్‌లో..

రేగొండ: ప్రతి విద్యార్థి నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలని రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం సుభాష్ చంద్ర బోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప పోరాటయోధుడని కొనియాడా రు. విద్యార్థులు బాల్యం నుంచే దేశభక్తి భావాన్ని, క్రమశిక్షణను పెంపొందించుకుని వారి అడుగుజాడలలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కుసుమ వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు రాజేందర్, వినోద్‌కుమార్, అజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సుభాస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ యూత్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి కేదారి ప్రవీణ్, నెహ్రూ యూత్ క్లబ్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి జాడి గట్టయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, రమేష్, సరిత, వరప్రసాద్ పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు ఇలాగేనా..?



తలుపులు ఊడిపోయి ఉన్న మరుగుదొడ్లు

ఎస్ఎస్ తాడ్వాయి: మేడారంలోని ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్ ఆవరణలోని మరుగుదొడ్లు తలుపు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. జాతర సందర్భంగా రెండు నెలల ముందు నుంచే ఐటీడీఏ అతిథి గృహంలో నిత్యం ఉన్నతాధికారులు, అధికారులు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా శాఖ వారీగా ఈ సమీక్ష సమావేశాలకు వందల సంఖ్యలో అధికారులు, సిబ్బంది హాజరవుతారు. అధికారుల సౌకర్యార్థం వాటిని ముందస్తుగానే మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాల్సి ఉండగా వాటిని పట్టించుకోవడం లేదు. సమీక్షలకు హాజరైన అధికారులు మలమూత్ర విసర్జన కోసం బయటికి వెళ్తూ ఇబ్బందులు పడాల్సి వస్తుంది. జాతర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు నిత్యం క్యాంప్ ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నప్పటికీ మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడం వారి పనితీరుకు అద్దం పట్టినట్లు కనిపిస్తోంది.

### కొనసాగుతున్న సర్వే



విద్యార్థుల వివరాలను సేకరిస్తున్న మహేష్

టేకుమట్ల: చదువు మానేసిన, బడికి రాని విద్యార్థుల కోసం సర్వే కొనసాగుతున్నట్లు టేకుమట్ల కాంప్లెక్స్ సీఆర్‌పీ మైదం మహేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఓఎస్‌సీ(అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్) సర్వే చేశారు. ఈ సందర్భంగా పిల్లలు బడికి రాకపోవడానికి, బడి మానేయడానికి గల కారణాలను విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కావున విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కై పాఠశాల, కళాశాలల్లో చేరాలని కోరారు.

### లింగాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

రేగొండ: మండలంలోని లింగాల గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే వైద్యశిబిరం ఏర్పాటు చేసి 72 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, తోట శ్రీధర్, డీఎంహెచ్ఓ మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, పీఓఎన్‌సీడీ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

మొగుళ్లపల్లి: మండలంలోని ఇస్సిపేటలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్సిపేటలోని వాగోడ్డుపల్లికి చెందిన దివిటీల మహేష్ ఇస్సిపేట వాగు నుంచి టీఎస్ 05యూడీ 3248 నంబర్‌గల ట్రాక్టర్ ద్వారా ఎలాంటి అనుమతి పత్రం లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి సీజ్ చేసినట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు.

# జీవితంలో విద్యార్థి దశ కీలకం



చిత్రాలను చూపిస్తున్న ఎస్సై కృష్ణప్రసాద్

ఏటూరునాగారం: ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ కీలకమని ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో మేడారం మహాజాతర పోలీస్‌ల సేవ అనే అంశంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈఓ సురేందర్‌తో కలిసి ఎస్సై హాజరై చిత్ర లేఖనపోటీలను ప్రారంభించి పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రలాలను చూసి విద్యార్థులను అభినందించారు. ఆరు ఉన్నత పాఠశాలలో బెస్ట్ మూడు చిత్రాలను ఎంపిక చేసి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి పంపించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ అరుణ, ఏహెచ్ఎస్ హెడ్మాస్టర్ రేవతి, డ్రాయింగ్ టీచర్లు, రమేష్, తిరుపతి, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, శ్రీదర్‌నాయక్, సత్యారావు, టీచర్లు హరిత, స్వరూప, రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం



నోటీసు ఇస్తున్న పంచాయతీ సిబ్బంది

గోవిందరావుపేట: మండలంలోని పస్రా గ్రామన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా చేయాలనేదే గ్రామ పంచాయతీ లక్ష్యం అని కార్యదర్శి పూనెం శరత్ బాబు అన్నారు. పస్రా గ్రామంలో మంగళవారం గ్రామంలోని దుకాణ సముదాయాలను తిరుగుతూ షాపుల్లో ఎలాంటి ప్లాస్టిక్ కవర్లు ఉండకూడదని వాటిని అమ్మకూడదు అని యజమానులకు నోటీసులు జారీ చేశారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల భూకాలుష్యం, వాయు కాలుష్యం అవుతుందని, ఫిబ్రవరిలో నిర్వహించే మేడారం జాతరలో ప్లాస్టిక్ కవర్ల వాడకం ఎక్కువగా ఉంటుందని ముందస్తు చర్యలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని షాప్ యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూనెం శరత్ బాబు, బిల్ కలెక్టర్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు అంజూమ్, శ్వేత, సంపత్ పాల్గొన్నారు.

# యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏటూరునాగారం: రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రను బీజేపీ నాయకులు అడ్డుకోవడం అప్రజస్వామికం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్రను బీజేపీ నాయకులు అడ్డుకున్నందుకు మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శాంతియుతంగా కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రపై అస్సాంలో చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కాంగ్రెస్ యాత్రకు గౌహతి మీదుగా వెళ్లేందుకు అనుమతి నిరాకరించడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, నాయకులు లాలయ్య, నర్సింహారావు, బాలరాజు, ఎల్లయ్య, గౌస్, రియాజ్, రాధిక, అరుణ, నర్సయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి



మాట్లాడుతున్న దొడ్డ ప్రతాప్‌రెడ్డి

వెంకటాపురం(ఎం): విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలనిడీఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు దొడ్డ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట, పాలంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దొడ్డ ప్రతాప్‌రెడ్డి మంగళవారం గణిత ప్రాక్టీస్ వర్క్ బుక్స్, స్టేషనరీ (పెన్సిల్,రబ్బర్, షార్ప్‌నర్) అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డుకాకుడదని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు డీఎస్ఆర్ ట్రస్టు తోడుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనగాం బాబురావు, విక్రమ్ రాజ్, కోకిల శ్రీరంగం, మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రాం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై కృష్ణప్రసాద్

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో ఆలయ చైర్మన్ కూనురు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం క్యాలెండర్‌ను ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండెబోయిన రవి, బుర్రం శ్రీనివాస్‌గౌడ్, సాలయ్య, పాలకుర్తి రవీందర్, పులి నర్సయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి నరేందర్, ఉపాధ్యక్షుడు గడ్డం మహేష్, కూనూరు మహేష్, గడ్డం రాజమౌళి, రమేష్, గడ్డం వినయ్ కుమార్, రామ్ నర్సయ్య, రఘు, సదానందం, చందు తాళ్లపల్లి మోహన్, పంజాల కృష్ణ, సుధాకర్, సంతోష్, ప్రసాద్, యాకయ్య పాల్గొన్నారు.

### అవగాహన సదస్సు



మాట్లాడుతున్న ఎంపీడీఓ ఆంజనేయులు

మహాముత్తారం: మండకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండలస్థాయి అధికారులతో పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2023లో అన్నిశాఖల ద్వారా మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం వాటి వివరాలను ఈ నెల 25లోపు ఒక నమూనాలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి ఎం శ్రీనివాస్‌రావు, మండల వ్యవసాయ అధికారి సతీష్, వైద్యాధికారి సందీప్, పశువైద్యాధికారి అభిషేక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మమత, భాగ్యలక్ష్మి, ఏపీఓ కుమారస్వామి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డ్రెయినేజీలు నిర్మించాలని వినతి



వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గుడాడ్‌పల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీలు నిర్మించాలని గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వినతిపత్రం అందజేశారు. డ్రెయినేజీలు లేకపోవడం వలన వర్షాకాలంలో వరదనీరు మొత్తం ఇళ్లలోకి చేరుతుందన్నారు. చిలువేరు సుదీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.